నవతరం
RNI NO. APTEL/2014/58326
తెలుగు దినపత్రిక
సంపుటి : -13 సంచిక : 86 ఎడిషన్ ఇన్‌ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి
శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాజమండ్రి
27-01-2026 మంగళవారం వెల : 1 /- పేజీలు : 4

# గుండ అప్పలసూర్యనారాయణ ఆశయాలకు అండగా ఉంటాం : చంద్రబాబు



- దివంగత గుండ అప్పలసూర్యనారాయణ సేవలు చిరస్మరణీయం
- గుండ అప్పలసూర్యనారాయణ విగ్రహ ఏర్పాటుకు సానుకూలత

**నవతరం ప్రతినిధి -శ్రీకాకుళం**

మంగళగిరిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును దివంగత నేత, మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ కుమారులు గుండ శివగంగాధర్, గుండ విశ్వనాథ్‌లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దివంగత గుండ అప్పలసూర్యనారాయణ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహించినందుకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, తాను విదేశీ పర్యటనలో ఉండడం వల్ల స్వయంగా అంత్యక్రియలకు హాజరు కాలేకపోయినందుకు విచారం వ్యక్తం చేస్తూ, గుండ అప్పలసూర్యనారాయణ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

### అందరం తెలుగుదేశం కుటుంబమే : చంద్రబాబు

గుండ అప్పలసూర్యనారాయణ తెలుగుదేశం పార్టీకి, ప్రజాసేవకు చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. "ఆయన శరీరంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశీస్సులు, ఆశయాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయి. ఆయన ఆశయ సాధన కోసం మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారు.

### కుటుంబానికి అన్ని విధాల అండ

గుండ కుటుంబం స్థానికంగానే ఉంటామని చెప్పడంతో ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. ప్రజలతో మమేకమై, ప్రజాసేవలో కొనసాగడం గుండ అప్పలసూర్యనారాయణకు నిజమైన నివాళి అవుతుందని చంద్రబాబు సూచించారు. అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం, పార్టీ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.

### కాంస్య విగ్రహ ఏర్పాటుపై సానుకూల స్పందన

ఈ సందర్భంగా దివంగత నేత గుండ అప్పలసూర్యనారాయణ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయన కుమారులు ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. దీనికి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి, విగ్రహ ఏర్పాటు కోసం ప్రభుత్వపరంగా తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు గుండ శివగంగాధర్, గుండ విశ్వనాథ్‌లు తెలిపారు.

# ప్రజాసేవకు పట్టాభిషేకం

## ఉత్తమ పరిపాలనకు ప్రతీకగా నిలిచిన సంతకవిటి డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు



**నవతరం-సంతకవిటి**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో సంతకవిటి మండలం డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు ఉత్తమ అవార్డుకు ఎంపికై ప్రత్యేక గుర్తింపు పొందారు. జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి చేతులమీదుగా ఆయన ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును స్వీకరించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, విధుల్లో నిబద్ధతతో సమర్థవంతమైన పరిపాలనా సేవలు అందించినందుకు గాను జిల్లా యంత్రాంగం ఆయనను అభినందించింది. రెవెన్యూ పరిపాలనలో పారదర్శకతను పాటిస్తూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చిత్తశుద్ధితో పని చేయడంలో ఆర్. మధు ప్రత్యేకత చూపారని అధికారులు తెలిపారు. సమస్యల పరిష్కారంలో వేగం, బాధ్యతాయుతమైన నిర్ణయాలు ఆయనను ప్రజల్లో ఆదరణ పొందే అధికారిగా నిలబెట్టాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు మాట్లాడుతూ, తనకు లభించిన ఈ అవార్డు మరింత బాధ్యతతో పనిచేయడానికి ప్రోత్సాహాన్ని ఇస్తుందని, ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఆయనకు ఈ అవార్డు లభించడంపై పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# అత్యంత వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు













**నవతరం -శ్రీకాకుళం**

సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం 9.00 గంటలకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బృందాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శాంతికి చిహ్నంగా కలెక్టర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిలతో కలిసి గాలిలోకి పావురాలు, రంగురంగుల బెలూన్లను వదిలారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాయుధ దళాల పరేడ్ ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. జిల్లా సాయుధ పోలీస్ దళం రిజర్వు ఇన్‌స్పెక్టర్ ఎన్.శంకర్ ప్రసాద్ పరేడ్ కమాండర్‌గా వ్యవహరించగా, పరేడ్ బృందాలు గంభీరంగా అడుగులు వేశాయి. ఆర్మడ్ రిజర్వ్ ప్లటూన్ కమాండర్‌గా ఆర్‌ఎస్‌ఐ ఎల్.శ్రీనివాస రావు, ఎస్.టి.ఎఫ్ ప్లటూన్ కమాండర్‌గా ఆర్‌ఎస్‌ఐ జి.రవి, సివిల్ పోలీస్ బృందానికి పోలాకి ఎస్సై రంజిత్, మహిళా పోలీస్ ప్లటూన్‌కు ఉమెన్ పి.ఎస్ ఎస్సై లావణ్య నాయకత్వం వహించారు. వీరితో పాటు ఏఆర్‌ఎస్‌ఐలు పి.గోవిందరావు, జి.వి.రావు, ఏఎస్సై బాలకృష్ణ మూర్తి, డబ్ల్యుఏఎస్సై ఎల్.వెంకట లక్ష్మి పరేడ్‌ను సమర్థవంతంగా నడిపించారు. పోలీసు జాగిలాల (డాగ్ షో) విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా ఎనిమిదేళ్ల 'మున్న' కలెక్టర్‌కు, నాలుగేళ్ల 'బ్యూటీ' ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందించి గౌరవవందనం చేశాయి. అనంతరం డైసి, మున్న,

-మిగతా 2లో

# ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నవతరం -శ్రీకాకుళం**

ఇందిరా విజ్ఞాన్ భవన్ లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా డిసిసి అధ్యక్షులు సలపల అన్నాజీ రావు జిల్లా కాంగ్రెస్ నాయకులుతో కలిసి పతాక ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిపబ్లిక్ డే శుభాకాంక్షలును తెలిపారు.
ఆనాడు ఎందరో త్యాగధనులు సాధించుకున్న స్వాతంత్ర్యం వాటి ఫలాలు అందరికి అందాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే మనమంతా స్వేచ్ఛగా ఉన్నామని తెలిపారు.
పౌరులు హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మంత్రి నరసింహమూ ,కె వి ఎల్ ఎస్ ఈశ్వరి లను సత్కరించారు కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రెల్ల సురేష్,డిసిసి ఉపాధ్యక్షులు కె వి ఎల్ సి ఈశ్వరి, ఇజ్జురోతు రమణ, ఆముదాలవలస కోఆర్డినేటర్ బొచ్చ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

ఎడిటోరియల్

# సమాఖ్యపై దాడి!

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో సహకార ఫెడరలిజం గురించి పేర్కొన్నదే కాని ఆచరణలో రాజ్యాంగ ఫెడరల్? స్ఫూర్తిని, సాంప్రదాయాల్ని ధ్వంసం చేయడం దారుణమైన విషయం. రాష్ట్ర ప్రథమ పౌరునిగా, రాజ్యాంగ పరిరక్షకునిగా వ్యవహరించాల్సిన గవర్నర్లు ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరిస్తుండడం సిగ్గుచేటు. కేరళ, తమిళనాడు అసెంబ్లీల్లో మంగళవారం గవర్నర్లు వ్యవహరించిన తీరు రాజ్యాంగ స్ఫూర్తిని దిగజార్చేలా ఉంది. ఆ బాటలోనే కర్నాటక గవర్నర్? కూడా నడుచుకుంటానని బుధవారం నాడు ప్రకటించడం విస్మయకరం. ఏదైనా రాష్ట్ర ఎన్నికలలో బీజేపీయేతర పార్టీలకు మెజార్టీ సీట్లు లభిస్తే వారిని అధికారంలోకి రానీయ కుండా కమలనాథులే గద్దెనెక్కేలా చేయడంలో గవర్నర్లను పావులుగా వాడడం మోడీ- షా పాలనలో సర్వసాధారణమైపోయింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను వివిధ రూపాల్లో ఇబ్బందుల పాల్జేయడానికి గవర్నర్లే పనిముట్లు కావడం మరో విషాదం. ముఖ్యంగా ఉన్నత విద్యారంగంలో మనువాద భావజాలాన్ని వ్యాపింపజేయడానికి, విశ్వవిద్యాలయాల్లో విద్వేష వాతావరణాన్ని విస్తరింపజేయడానికీ ఇటీవల లోక్?భవన్?లుగా పేరు మార్చుకున్న రాజ్?భవన్?లే వేదికలు కావడం విచారకరం. కేరళ ఆర్థిక సంక్షోభ పరిస్థితులకు కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత ధోరణే కారణమంటూ అక్కడి ఎల్?డిఎఫ్? ప్రభుత్వం గవర్నరు ప్రసంగ పాఠంలో స్పష్టంగా పేర్కొనగా గవర్నర్? రాజేంద్ర విశ్వనాథ్? అర్లేకర్? ఆ భాగాన్ని చదవకుండా కత్తెర వేశారు. రాష్ట్ర కేబినెట్? ఆమోదించిన ప్రసంగ కాపీలో ముఖ్యమైన అంశాలను విస్మరించి .. తన స్వీయ వ్యాఖ్యానాలు చేర్చి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానపర పత్రమైన గవర్నరు ప్రసంగ పాఠం చదివేది గవర్నరే అయినా ..రాష్ట్ర కేబినెట్? ఆమోదించిన ప్రసంగాన్నే ఆయన చదవాలన్నది రాజ్యాంగ నియమం. అర్లేకర్? ఈ రాజ్యాంగ నియమాన్ని ఉల్లంఘించారని గుర్తించిన వెంటనే ముఖ్యమంత్రి పినరయి విజయన్? గవర్నరు చేసిన ప్రసంగ పాఠాన్ని సరిదిద్దాల్సి వచ్చింది. ఆర్థిక సంక్షోభం, పెండింగ్? బిల్లులు వంటి అంశాలను ప్రసంగ పాఠంలో ఉన్నా.. ఆ భాగాన్ని గవర్నర్? విస్మరించి స్వీయ భాషణలు వినిపించారు. సమాఖ్య విధానం, రాజ్యాంగ విలువలను కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తున్న కారణంగా కేరళ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులు చాలా కాలంగా పెండింగ్?లో పెట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించ వలసివచ్చిన విషయం విదితమే! కేరళపై కేంద్ర వివక్షకు నిరసనగా ముఖ్యమంత్రితో సహా పాలక కూటమి నేతలు తిరువనంతపురంలో ఇటీవల భారీ ధర్నా కూడా చేపట్టారు. తమిళనాడు అసెంబ్లీలోనూ దాదాపు ఇదే తరహా వివాదస్పద ఘటన చోటుచేసుకున్నది. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దానిస్థానంలో తీసుకొచ్చిన విబిజి ఆర్?ఎఎంజిని వెనక్కి తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నరు ప్రసంగ పాఠంలో చేసిన డిమాండ్?ను చదవాల్సి వస్తుందని ఏకంగా సభ నుంచే గవర్నరు రవి వాకౌట్? చేశారు. వరుసగా నాలుగో ఏడాది ఆయన ఇటువంటి దుస్సంప్రదాయాన్ని కొనసాగించడం గర్హనీయం. తమిళనాడు అసెంబ్లీలో గవర్నరు ప్రసంగానికి ముందు తమిళతల్లి గీతం..ప్రసంగం ముగించాక జాతీయ గీతం ఆలపించడం ఆనవాయితీ. కానీ ఈ సాంప్రదాయానికి భిన్నంగా తన ప్రసంగానికి ముందుగానే జాతీయగీతం ఆలపించాలని సభాపతిని గవర్నరు కోరడంతో ఆయన సభా సాంప్రదాయాల ప్రకారం తమిళతల్లి గీతం ఆలపిస్తారని గుర్తుచేశారు.

ఆ సాకుతో గవర్నరు సభ నుంచి వెళ్లిపోయారు. సభా సాంప్రదాయాలను పదేపదే గవర్నర్లు ఉల్లంఘిస్తున్న ఉదంతాలు పెరుగుతున్న నేపథ్యంలో శాసనసభలో గవర్నరు ప్రసంగ సాంప్రదాయాన్నే రద్దు చేయాల్సిన అవసరం ఉందన్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్? వ్యాఖ్యలు ఆలోచింపదగినవి. ప్రజలెన్నుకున్న శాసన సభను, మెజార్టీ సాధించిన పార్టీ లేదా కూటమి పాలనను పూర్వపక్షం చేస్తున్న గవర్నర్ల వ్యవస్థనే రద్దు చేయాలన్న డిమాండ్? కూడా సబబైనదే! అయితే, భారత రాజ్యాంగం ప్రవచించిన మౌలిక స్వరూపంలోని ఫెడరలిజాన్ని ధ్వంసం చేయబూనుకున్న కేంద్ర పాలకుల విధానాలను ప్రతిఘటించడం నేటి కర్తవ్యం.

# సన్ షైన్ స్కూల్లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతరం -శ్రీకాకుళం

ఈ కార్యక్రమానికి 31వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్, ఏపీ కనీస వేతనాల సలహామండలి డైరెక్టర్ విభూది సూరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలతోనే భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తోందన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి హక్కులు, బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించిందని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. విద్యే అభివృద్ధికి మూలాధారం అని, చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. గణతంత్ర దినోత్సవం మనకు రాజ్యాంగ ప్రాముఖ్యతను గుర్తు చేసే పవిత్రమైన దినమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సన్ షైన్ స్కూల్ కరెస్పాండెంట్ ప్రదీప్, అకాడమిక్ డైరెక్టర్ నీరజ ,నాగేశ్వరరావు ,వైస్ ప్రిన్సిపల్ సుధాకర్ ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప లత, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం జాతీయ గీతాలాపనతో ముగిసింది.

# గంటేడ కథల్లో వర్గ స్వభావం

నవతరం -రాజాం

ప్రముఖ కళింగాంధ్ర కథకుడు గంటేడ గౌరునాయుడు తన కథలన్నింటిలో వర్గ స్వభావాన్ని చక్కగా చిత్రించారని ప్రముఖ సాహితీవేత్త మూడడ్ల శ్రీనివాసరావు తెలిపారు. పార్వతీపురం ప్రాంత కొండలలోను, మైదానాలలోనూ గల గ్రామాలలో ఆధిపత్య వర్గాలు బలహీనవర్గాలను ఏ విధంగా దోచుకుంటున్నాయో వారి కథల్లో చిత్రించారని ఆయన అన్నారు. స్థానిక వేద గాయత్రి జూనియర్ కళాశాలలో రాజాం రచయితల వేదిక 132వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాసరావు ముఖ్యవక్తగా 'గంటేడ కథల్లో మానవీయ విలువలు' అనే అంశంపై ముఖ్య ప్రసంగం చేశారు. రచయిత తాను నివసించిన గ్రామీణ జీవితాన్ని, అక్కడి సంఘటనలను కళ్ళకు కట్టినట్టు చూపించారని చెప్పారు. మన కళ్ళ ఎదుట తిరుగాడుతున్న ప్రజలే ఇందులోని పాత్రలుగా కనిపిస్తుంటారని వివరించారు. కలింగాంధ్ర గ్రామీణుల వాడుకలోని సామెతలు, నానుడులు విరివిగా ఈ కథల్లో చదవవచ్చునని అన్నారు. రైతు జీవితాన్ని ఇంత



బాగా చెప్పిన కథకులు ఇప్పట్లో ఎవరూ లేరని విడమరిచారు. అనంతరం శ్రీనివాసరావును వేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు. శాసపు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేదిక నిర్వాహకుడు గార రంగనాథం, పెంకి దయానిధి నాయుడు, కిమిడి సత్యం, గోకవలస కృష్ణమూర్తి, రౌతు గణపతి రావు నాయుడు, బొంతు సూర్యనారాయణ (ప్రవాహి) డా. ఆల్తిమోహన రావు, పిల్లా తిరుపతిరావు, సమతం మహేశ్వర రావు, పొదిలాపు శ్రీనివాస్, పడాల కవీశ్వరరావు, కుదమ తిరుమలరావు, అంబల్ల రామ్మూర్తి, గ్రంధి సూర్యారావు, అమనాన నాగేశ్వరరావు, ముడిల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగమే ఈ దేశానికి దిక్సూచి

## ఏ పి విద్యా, సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎం జె బాబు



నవతరం -శ్రీకాకుళం

భారతదేశ 77 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణ పరిధిలో ఆదివారంపేట లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. సచివాలయం ప్రాంగణంలో జెండా వందనం కార్యక్రమం జరిగింది. అనంతరం జిల్లా తెలుగు దేశం పార్టీ కర్యాలయంలో జెండా వందన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పి ఎం జె బాబు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న డా బి ఆర్ అంబేద్కర్ రచించిన నావభారత రాజ్యాంగం ముసా యిదా ఏమోదింపబడి 1950 జనవరి 26 న అమలు లోకి తీసుకు రావడం జరిగింది. ఆనాటి నుండి భారతదేశం సర్వసత్తాక ఘనతంత్ర దినోత్సవం గా ప్రకటించబడింది. అందరూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించి వారి ఆశయాలు పాటించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో రెండో డివిజన్ ఇంచార్జి రాజారావు, జగన్, రమణ, తారక్, సచివాలయం సిబ్బంది జ్ఞానేష్, వనిత, వినీల, భారతి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

బ్యూటీలు కలిసి చేసిన 'ఒబీడియన్స్ డ్రిల్', రెండేళ్ల రోజా చేసిన అద్భుతమైన 'హార్డిల్ జంప్', అగ్నికీలల మధ్య నుంచి దూకడం, బ్యూటీ ప్రదర్శించిన 'పేపర్ అండ్ మిల్క్ ఎక్సర్‌సైజ్' విన్యాసాలు చూసి మైదానం చప్పట్లతో మారుమోగింది. హ్యాండ్లర్లు ఎల్. మాధవరావు, కె. ఈశ్వరరావు, సిహెచ్. జనార్దన, వి.

# అత్యంత వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కోదండరావుల పర్యవేక్షణలో ఈ జాగిలాలు తమ తెలివితేటలను చాటాయి. . అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మొత్తం 150 మంది అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు. చివరగా వివిధ శాఖల స్టాల్స్‌ను సందర్శించి పథకాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సైనికుల గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతరం -శ్రీకాకుళం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా పెద్ద రెల్లి వీధి లో జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీమతి ఎ. శైలజ గారి ఆధ్వర్యంలో మాజీ సైనికుల సమక్షంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది అని మాజీ సైనికుల అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం మీడియా కి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి శైలజ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సైనికులుగా మీరు చేసిన సేవలు మరువలేనివి అని మాజీ సైనికులనుద్దేశించి కొనియాడారు. మాజీ సైనికులకు మరింత గుర్తింపు వచ్చే విధంగా జిల్లా లో కార్గిల్ పార్క్ తయారు అవుతుంది అని అది త్వరలో ప్రారంభం కానుంది అని తెలిపారు. జిల్లా లోని మాజీ సైనికులకు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు గణతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలియ జేశారు. డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్ మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం చైర్మన్ గ్రూప్ కెప్టెన్ పి. ఈశ్వరరావు మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావుల త్యాగఫలాలతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగ బద్ధులై ఉండాలి అని పిలుపునిచ్చి జిల్లా వ్యాప్త మాజీ సైనికులకు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు గణతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలియ జేశారు.

జిల్లా అధ్యక్షులు పూర్ణ చంద్ర రావు కటకం మాట్లాడుతూ, సొసైటీ లో మన మాజీ సైనికుల వీర నారీమనుల గౌరవం పెరిగే విధంగా మనం అందరం వ్యవహరించాలి అని ఇటీవల జరిగిన రథసప్తమి సేవలో మాజీ సైనికులు వీరనారీమణులు పాల్గొని మంచి గౌరవాన్ని తెచ్చారు అని కొనియాడారు. అంతిమంగా జాతీయ గీతాన్ని ఆలపించి భారతమాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్ మెన్



ఫెడరేషన్ శ్రీకాకుళం అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం తో పాటు చైర్మన్ విశ్రాంత గ్రూప్ కెప్టెన్ పి. ఈశ్వరరావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీమతి ఎ. శైలజ, హానరరీ ప్రెసిడెంట్ తర్రా కృష్ణ రావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎస్. రామకృష్ణ, కోశాధికారి ఎమ్. సింహాచలం, అడ్వైజర్ లు పైడి రామారావు, పి. పద్మావతి, మహిళా సెక్రటరీ లు శ్రీమతి కె. జగ్గమ్మ, శ్రీమతి డి. భారతి, లీగల్ అడ్వైజర్ పైడి విశ్వేశ్వర రావు,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఎమ్. ఎన్. రావు, బి. రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సైనిక సంక్షేమానికి అండగా 'యోగ' రామారావు

## జాతీయ రక్షణ నిధికి రూ. లక్ష విరాళం

నవతరం -శ్రీకాకుళం

భరతమాత ముద్దుబిడ్డలైన దేశ రక్షకుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసనసభ్యులు గొండు శంకర్ పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. యోగా గురువు, రెడ్?క్రాస్ జిల్లా శాఖ సభ్యులు యోగ రామారావు ఉచిత గురుకుల సంస్థ (హైదరాబాద్) సహకారంతో 'జాతీయ రక్షణ నిధి'కి ప్రకటించిన లక్ష రూపాయల చెక్కును సోమవారం ఆర్ట్స్ కళాశాల గణతంత్ర వేడుకల సభలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమరవీరుల కుటుంబాలకు, గాయపడిన సైనికుల పిల్లల ఉన్నత చదువులకు ఈ నిధి ఎంతో



తోడ్పడుతుందని, రామారావు సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డితో కలిసి యోగ రామారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, సభ్యులు చిన్మయి రావు తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలిలో పలుచోట్ల ఘనముగా
# గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతరం టెక్కలి

నేడు టెక్కలి లో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భముగా పలుచోట్ల ఘనముగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భముగా టెక్కలి సమీపంలోని ఐటమ్ ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ కె. సోమేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్ సి సి విద్యార్థుల గౌరవ వందనాన్ని సమర్పించారు. అలాగే టెక్కలి టిడిపి కార్యాలయంలో పతాకావిష్కరణకు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. టెక్కలి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ గొశీడెల సుజాత మరియు వార్డు సభ్యులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మరియు టెక్కలి కోర్టుల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జ్ బి.నిర్మల, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్ ఏజీపీ డి.వి వివేకానంద్ లు పాల్గొని ఘనముగా గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు.

ఈ సందర్భంగా పలుచోట్లలో పలువురు వక్తలు మాట్లాడుతూ భారత గణతంత్రశీ అమలులోకి వచ్చిన తరువాత ప్రజలకు విద్యా ఆర్థిక అవకాశాలు విస్తారముగా లభించాయని ఈ రాజ్యాంగం దేశాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# జామియా మసీదులో ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతరం -శ్రీకాకుళం

నగరంలో జి.టి.రోడ్డులో ఉన్న జామియా మసీదు ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వసత్తాక, లౌకిక ప్రజాస్వామ్యమే గణతంత్రమని, దాదాపు 200 ఏళ్ల బ్రిటిషర్ల పాలన నుంచి భరతమాతకు 1947 ఆగస్టు 15న విముక్తి లభించిందన్నారు. ఇక 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, ఈ సుదినమే గణతంత్ర దినోత్సవమన్నారు. రాజ్యాంగం ద్వారా సమాజంలో కుల, మత భేదాలు లేకుండా ప్రజలందరికీ సమాన ప్రాథమిక హక్కులు కల్పించబడ్డాయన్నారు. సమరయోధుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు ఇమామ్ (ముఫ్తీ) మహమ్మద్ జియావుర్ రెహమాన్, ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ వహాబ్, మసీదు మౌజన్ మొహమ్మద్, జామ్యా మసీదు మేనేజింగ్ కమిటీ కార్యదర్శి మహమ్మద్ యాసిన్, కోశాధికారి మీర్ అసదుల్లా, జాయింట్ సెక్రెటరీలు అబ్దుల్ గఫర్ ఖాన్, షేక్ సలీం, కమిటీ సభ్యులు అలీ భాయ్, ఇబ్రహీం,చాన్ భాష, ఎండి రఫీ, మత పెద్దలు ఇస్మాయిల్, సలీం ఖాన్, కమల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాలకి విశేష స్పందన

నవతరం టెక్కలి

టెక్కలిలో అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలకు విశేష ఆదరణ లభించిందని అభయం సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు.. రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా హాస్పిటల్ ఆవరణంలో 30 మంది రక్తదాతలు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారని ఆయన తెలియజేశారు. రక్తదానం చేస్తే ఏమైనా అవుతుందేమో అని ప్రలోభాలకు లోనుకాకుండా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రతి ఏడాది ఆగస్టు15, జనవరి 26 తేదీల్లో మా అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని రక్త దాతలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. రక్తదాతలకు సర్టిఫికెట్ మెమెంటో తో పాటు పోషకాహార కిట్టును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో




అభయం సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాస రావు, సెక్రటరీ లాడె కామేశ్వర రావు, ట్రెజరర్ శ్రీనివాస బెహరా, టీడీపీ నాయకులు కోళ్ల వసంత్, సంఘ సభ్యులు అద్దాల వీరభద్రాచారి, యన్ సింహాచలం, మూగి దుర్గారావు, మున్నా, కూర్మాపు కళ్యాణ్ పాల్గొన్నారు

# రేపు దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మె

## శ్రీకాకుళం జిల్లాలో 300 మంది పాల్గొనే ధర్నా, ర్యాలీ

నవతరం -శ్రీకాకుళం

అపరిష్కృతంగా ఉన్న బ్యాంకు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, దేశవ్యాప్తంగా బ్యాంకు యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన బ్యాంకు ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారు.

ఇప్పటికే వివిధ దశల్లో బ్యాంకుల ఎదుట ధర్నాలు, నిరసన ర్యాలీలు నిర్వహించిన ఉద్యోగులు, తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు, మూడు సంవత్సరాలుగా అనేక జాతీయ బ్యాంకులను విలీనం చేయడంపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. జాతీయ బ్యాంకుల్లో ప్రస్తుతం రెండు లక్షలకుపైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ, వాటి భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని యూనియన్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ఉద్యోగులపై పనిభారం తీవ్రంగా పెరిగిందని వారు వాపోతున్నారు. అలాగే, వారానికి ఐదు రోజులు పని దినాలు కల్పిస్తామని భారత బ్యాంకుల అసోసియేషన్‌కు ఇచ్చిన హామీని ఇప్పటివరకు అమలు చేయకపోవడం పట్ల ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, జనవరి 27న జరుగనున్న సమ్మెలో భాగంగా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా జాతీయ బ్యాంకుల పరిధిలో పనిచేస్తున్న సుమారు 1,500 మంది ఉద్యోగులు, అధికారులు సమ్మెలో పాల్గొననున్నారు. ఇందులో భాగంగా 300 మంది ఉద్యోగులు, అధికారులు స్థానికంగా నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

సమ్మె కార్యక్రమాల్లో భాగంగా, రేపు జి.టి.రోడ్లో సి.ఎమ్.ఆర్. ప్రక్కన ఉన్న జిల్లా కో–ఆపరేటివ్ బ్యాంక్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి, అక్కడి నుంచి ఉమెన్స్ కాలేజ్ రోడ్లోని యూనియన్ బ్యాంక్ వరకు ర్యాలీగా వెళ్లనున్నారు. అనంతరం సూర్యమహాల్ జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి, తిరిగి జిల్లా కో–ఆపరేటివ్ బ్యాంక్ కార్యాలయం వద్ద నినాదాలతో సమ్మె కొనసాగించనున్నట్లు తెలిపారు.

ఈ సమ్మెకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని బ్యాంకు యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి...



నవతరం - నరసన్నపేట

ఘనంగా నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుక?లలో పాల్గొన్న – ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ చైర్మన్లు, డైరెక్టర్లు,సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందీ ప్రచార సభ క్యాలెండర్లను ఆవిష్కరించిన
# కేంద్ర మాజీ మంత్రి కిషోర్ చంద్రదేవ్

- జాతీయ భాష హిందీ అవసరం: కిషోర్ చంద్రదేవ్
- 90 ఏళ్లుగా హిందీ ప్రచార సభ సేవలు: సి ఎల్ నాయుడు
- రాజభాష హిందీ : కోనే శ్రీధర్



నవతరం -పాలకొండ

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ క్యాలెండర్లను సోమవారం కురుపాంలోని తన స్వగృహంలో కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ భాష హిందీని అందరూ గౌరవించాలని అన్నారు. దేశ రాజభాష అయినందున హిందీ భాషా జ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరమని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు సి.ఎల్. నాయుడు మాట్లాడుతూ, జాతీయ సమైక్యతకు హిందీ దోహదం చేస్తుందని, ప్రతి ఒక్కరు హిందీ నేర్చుకోవాలని కోరారు. కేంద్ర ఆర్థిక శాఖ హిందీ సలహా మండలి సభ్యులు కోనే శ్రీధర్ మాట్లాడుతూ, గత 90 ఏళ్లుగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ ద్వారా జాతీయ భాష ప్రచారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ ముద్రించిన వార్షిక క్యాలెండర్లను కేంద్ర మాజీ మంత్రి కిషోర్ చంద్రదేవ్ ఆవిష్కరించి పంపిణీ చేశారు.

**హిందీ పుస్తకావిష్కరణ:**

హిందీ మంచ్ విజయనగరం జిల్లాశాఖ అధ్యక్షులు, హిందీ స్కూల్ అసిస్టెంట్ ఏలూరి శ్రీనివాసరావు రాసిన హిందీ పుస్తకాన్ని కిషోర్ చంద్రదేవ్ ఆవిష్కరించి సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీ న్యూస్ ఎడిటర్ ఎం.వి. మల్లేశ్వరరావు, విశ్రాంత పోలీస్ అధికారి దేవానంద శాంతో, ఏలూరి శ్రీనివాసరావు, కేంద్ర మాజీ మంత్రి సిబ్బంది భమిడపాటి వెంకటరమణ (కన్నా) , గౌస్, వడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం



నవతరం -శ్రీకాకుళం

శ్రీకాకుళం సిపిఐ కార్యాలయం వద్ద సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొత్స సంతోష్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం సంతోష్ మాట్లాడుతూ 1950 జనవరి 26 న సంపూర్ణ గణతంత్రం ఆమోదించుకున్నామని, రాజ్యాంగం ఫలాలు అట్టడుగున ఉన్న ప్రజలకు ఇంకా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరూ ఐకమత్యంగా మత సామరస్యాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని రాజ్యాంగం పీఠిక చదివి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. పార్టీ జిల్లా సమితి సభ్యులు టీ తిరుపతిరావు, పార్టీ నాయకులు రాజు, వేణు, అన్నాజీ, కిషోర్, మణి, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ మందిరంలో వేడుకలు

# గణతంత్ర స్ఫూర్తి సామాన్యులకు చేరాలి

నవతరం -శ్రీకాకుళం

భారతదేశ రాజ్యాంగం రూపొందించిన స్ఫూర్తి, దాని ఫలాలు దేశంలో సామాన్యులకు అందించే దిశగా వ్యవస్థలు తమను తాము తీర్చిదిద్దుకుంటూ ముందుకు సాగడం ద్వారా మహనీయుల ఆకాంక్షలు పూర్తిస్థాయిలో నెరవేరుతాయని విద్వాన్ పైడి హరనాథరావు, ఆచార్య నిక్కు అప్పన్న, నిష్టల నరసింహమూర్తి, చౌదరి రాధాకృష్ణ పేర్కొన్నారు. గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తల స్మృతి వనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తొలుత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భిన్న జాతులు, మతాలు, విశ్వాసాలతో కూడిన భారతదేశంలో రాజ్యాంగ స్ఫూర్తి నేటికీ సజీవంగా ఉందన్నారు. ఎన్నో దేశాలు నియంతృత్వపాలనవైపు వెళ్లిపోతున్న క్రమంలో భారతదేశ సమైక్యతకు రాజ్యాంగం ఆయువుపట్టుగా నిలుస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తి చిట్టిచివరివరకు ఉన్న పౌరులకు చేరడమే అంతిమ కర్తవ్యంగా అందరూ పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు నటుకుల మోహన్, కొంక్యాన మురలీధర్, మెట్ట అనంతంభట్లు, పొన్నాడ రవికుమార్, కొంక్యాన వేణుగోపాల్, నక్క శంకరరావు, కురమాన అప్పారావు, జి.నాగేశ్వరరావు, శాస్త్రి, సువ్వారి రాజారావు తదితరులున్నారు.

# పలాసలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజ్యాంగ హక్కులతో పాటు విధులూ పాటించాలి: ఎమ్మెల్యే గౌతు శిరీష**



**నవతరం-పలాస**

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. పురపాలక సంఘ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, వందనం సమర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకొని నివాళులర్పించారు. రాజ్యాంగం మనకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులతో పాటు, దేశం పట్ల మనకున్న విధులను కూడా సమానంగా గౌరవించి, ముందుకు తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. "రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యాన్ని మన భావాలను తెలియపరచడానికి ఉపయోగించాలి కానీ, ఇతరులను కించపరచడానికి కాదని" ఆమె స్పష్టం చేశారు. "మన హక్కులను ఎలాగైతే అనుభవిస్తున్నామో, ఇతరుల గౌరవాన్ని కాపాడటం కూడా మన విధి అని గుర్తుంచుకోవాలి," అని ఆమె నొక్కి చెప్పారు. ఆగస్టు 15, జనవరి 26 కేవలం సెలవు దినాలు కావని, ఆ రోజుల ప్రాముఖ్యతను, మన బాధ్యతలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆమె ఉద్బోధించారు. అనంతరం అక్కడ ఉన్న మున్సిపల్ సిబ్బందికి ఉత్తమ కార్యాచరణ నిర్వర్తించిన వారికి ప్రశంసా పత్రాలను ఆమె చేతుల మీదుగా వారికి అందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు గారు, కమిషనర్ శ్రీనివాసరావు గారు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, మెప్మా సిబ్బంది, మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో వసంత పంచమి

**- రాధాస్వామి సత్సంగ భవనాల్లో భక్తి ప్రపత్తులు**

**- నిష్కామ సేవకు పునరంకితం కావాలి: సత్సంగుల పిలుపు**



**నవతరం-శ్రీకాకుళం**

జిల్లాలో వసంత పంచమి వేడుకలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. రాధాస్వామి సత్సంగ సభ (దయాల్?బాగ్?) ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరంతో పాటు జిల్లాలోని పలు శాఖల్లో భక్తులు ఆధ్యాత్మిక వేడుకల్లో మునిగితేలారు. నగరంలోని పెద్ద పోస్టాఫీసు ఎదురుగా ఉన్న సత్సంగ భవనాన్ని రంగురంగుల ముగ్గులు, విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

నిష్కామ సేవయే మార్గం:

దయాల్?బాగ్? ప్రధాన కేంద్రం నుంచి జరిగిన ప్రత్యక్ష ప్రసారాలను సత్సంగులు తిలకించారు. ఈ సందర్భంగా నిష్కామ సేవ యొక్క ఆవశ్యకతను చాటిచెప్పారు. ఫలితాల పట్ల మమకారం లేకుండా నిస్వార్థంగా కర్తవ్యాన్ని నిర్వహించడమే దయాల్?బాగ్? జీవన విధానానికి పునాది అని భక్తులు స్మరించుకున్నారు. తెల్లవారుజామున 3 గంటల నుంచే సామూహిక ప్రార్థనలు, ఆధ్యాత్మిక గీతాల ఆలపనతో భవన ప్రాంగణాలు మారుమోగాయి.

జిల్లా వ్యాప్తంగా వేడుకలు:

శ్రీకాకుళంతో పాటు పాలకొండ, ఖండ్యాం, సిరిపురం, రౌతుపేట, ఉంగరాడ బ్రాంచిల్లో వేడుకలు వైభవంగా జరిగినట్లు జిల్లా కార్యదర్శి ఎం. స్వామి శరన్? తెలిపారు. సత్సంగులంతా సోదర భావంతో ప్రార్థనల్లో పాల్గొని, అనంతరం సామూహికంగా ప్రసాదాలు స్వీకరించారు.

పర్యవేక్షణలో బ్రాంచి కార్యదర్శులు:

ఆంధ్ర రాధాస్వామి సత్సంగ్ సంఘ సభ్యులు ఎం.ఎస్.ఆర్.ఎస్. ప్రకాష్ రావు పర్యవేక్షణలో వివిధ బ్రాంచిల కార్యదర్శులు డా. పి. ఆనందరావు (శ్రీకాకుళం), కె. మెహతాలాల్ (పాలకొండ), ఎం. జీవన్ లాల్ (రౌతుపేట), సి.హెచ్. సత్యరాజు (సిరిపురం), బి. విజయకుమారి (ఖండ్యాం), ఎస్. వరలక్ష్మి (ఉంగరాడ) తమ తమ పరిధుల్లో వేడుకలను సమన్వయం చేశారు. నిరాడంబరత, క్రమశిక్షణతో కూడిన ఈ వేడుకల్లో సత్సంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని వసంత పంచమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# గురునాయుడు పేటలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు..!

**- ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవర్చుకోవాలి**

**- స్వాస్ సేవా సంఘం అధ్యక్షులు బూర్లె. పైడినాయుడు**

**నవతరం- విజయనగరం**

విజయనగరం జిల్లా,గుర్ల మండలం,ఫకీరుకిట్టలి గ్రామపంచాయతీ,గురునాయుడుపేట గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వాస్ సేవా సంఘం అధ్యక్షులు బూర్లె. పైడినాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవర్చుకోవాలి అని మనకు స్వాతంత్రం అయితే వచ్చింది కానీ దేశంలో ఇంకా పేదవాళ్లు అలానే ఉన్నారని,రక్త కొరతతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారని, ఆకలితో చాలా మంది అలమటిస్తున్నారని, మీయొక్క పుట్టినరోజుల్లో,పెళ్లి రోజుల్లో, జయంతి వర్ధంతిల్లో భాగంగా అనర్ధులకు భోజనాలు పంపిణీ,రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, అవయవ దానంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు నాయుడుపేట అంగన్వాడి టీచర్ బుర్లె.రవణమ్మ, మండల కృష్ణవేణి,గెడ్డపు సిద్దు, గెడ్డపు సత్యవతి,రెడ్డి పవన్,వెన్నె రాంబాబు, మండల లక్ష్మి,రాగోలు ఎల్లమ్మ,వెన్నె శ్రీదేవి, బుర్లె.కుమారి,రెడ్డి లక్ష్మి, మజ్జి రామలక్ష్మి, మండల ఇంద్ర,రెడ్డి ధనుష్,మండల అభిరామ్,తదితరులు పాల్గొన్నారు.



# పదివేల మంది భక్తులకు మజ్జిక పంపిణీ

**నవతరం-శ్రీకాకుళం**

కలియుగ ప్రత్యక్ష దైవన సూర్య భగవానుడు వెలసిన క్షేత్రమైన శ్రీ అరసవిల్లి రథసప్తమి సందర్భంగా ప్రత్యేక నిర్వహించ కార్యక్రమాల్లో భాగంగా న్యూస్ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ డాక్టర్ మణికంఠ మరియు జైల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ జె సాయి మరియు అభయాస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో పదివేల మంది భక్తులకు మజ్జిక పంపిణీ గ్లూకోజ్ బిస్కెట్స్ పులిహోర ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఫౌండేషన్ సభ్యుల్ని ప్రశంసంచడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్య సాయి , యశ్వంత్, రామకృష్ణ, మనోజ్, అజయ్, రవి శర్మ , కూర్మా రావు గారు, భాను మాస్టారు, ఏవీఎస్ సంస్థ కన్వేర్ బోర గోపి, ఏవీఎస్ సభ్యులు జితేంద్ర, టిడిపి అరసవిల్లి వార్డు ఇంచార్జ్ అర్జున్, భక్తి సురేష్ బత్తిలి సురేష్, సింహాద్రి సత్యనారాయణ, రామాలయ పంతులుగారు భాస్కర్ బట్ట సూర్యనారాయణ , హారిక తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్‌కు ఉన్నత స్థానం

**పలాస ప్రోగ్రెసివ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవ విశ్వేశ్వరరావు (నాని)**

**నవతరం- పలాస**

భారత రాజ్యాంగం నాలుగవ ఎస్టేట్ గా పిలిచే మీడియాకు ఉన్నతమైన స్థానం కల్పించిందని పలాస ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవ విశ్వేశ్వరరావు( నాని) తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పలాస లోని స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం స్వాతంత్ర్యం అనంతరం 1950 జనవరి 26న అమలు అయిందని, ఆ దినాన్ని ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవం గా ఆచరిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రా తత్వానికి సముచిత స్థానం కల్పించిందని, తద్వారా ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియాకు రాజ్యాంగంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు సంపూర్తిగా కల్పించడం ద్వారా నేడు మీడియా ప్రజా స్పందనను స్వేచ్ఛగా వినిపించ గలుగుతుందన్నారు. విభిన్న కులాలు మతాలు జాతులు కలిగిన భారతదేశం ఇప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం కలిగి అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోతూ ప్రపంచం లోనే సుస్థిరమైన అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా ఆవిర్భవించడం మన రాజ్యాంగ ఉత్కృష్టతకు అద్దశీ పడుతుందన్నారు. అయితే ఒక్కొక్కసారి మీడియా స్వేచ్ఛను హరించే నిరంకుశులు లేకపోలేదని, మెజార్టీ ప్రజానీకం ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల గొంతును వినిపించడమే మీడియా లక్ష్యమని దేవ విశ్వేశ్వరరావు ( నాని) స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ, బందాపు తిరుమల, డొక్కరి కృష్ణారావు, రామారావు, చలపతిరావు, వాసు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం

**నవతరం-మందస**

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం వినూత్న ప్రక్రియకు శ్రీకారం విశ్రాంతి టీచర్ నల్లహడ్డి మాస్టర్ సౌజన్యం.ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు వినూత్న ప్రక్రియ కి శ్రీకారం చుట్టి రిపబ్లిక్ డే పునస్కరించుకొని, సోమవారం హరిపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విశ్రాంతి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలని పురవీధుల్లో రాలి నిర్వహించారు అనంతరం పాఠశాల ఆవరణలో జాతీయ జెండా ఎగరవేశారు. పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రుల కు, విశ్రాంతి ఉపాధ్యాయులకు పుష్పగుత్యాల అందజేసి, దుస్సాలువా కప్పి సన్మానించారు. 200 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్లు స్కూల్ బ్యాగ్లను విశ్రాంతి ఉపాధ్యాయులు నల్ల హడ్డి మాస్టర్ సౌజన్యంతో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తను మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యను అభ్యసించి పాఠశాలకు గ్రామాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడే ఉజ్వల భవిష్యత్తు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు కొర్ల విశ్వనాథం చింతాడ కోదండరావు, దువ్వాడ దామోదరం , కొంచాడా కన్నయ్య మాస్టారు మాజీ ఎంపిటిసి బైరిశెట్టి గున్నయ్య మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్లా వాసుదేవ్ డాక్టర్ మట్ట కగేశ్వరరావు గొలుసు చంద్రశేఖర్ జి మురళి యు సోమనాదం , కనగల తేజేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం ఎస్ విజయ తదితరులు పాల్గొన్నారు.



Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Kranthi Publications, D.No.2-504/1, **Aditya Nagar** Colony, **Arasavilli,** Srikakulam,Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, **Published at :** Kranthi Publications, D.No.2-504/1, Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 8340844777**